అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 18 జూలై 2026 | పేజీలు : 04

రాగుల సేకరణకు ప్రభుత్వం ఆమోదం

- జూలై 31 వరకు గడువు పొడిగింపు - మంత్రి సవిత వినతికి స్పందించిన ప్రొరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ జూలై 17 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లాతో పాటు రాష్ట్రంలోని రాగులు పండించిన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2025-26 రబీ సీజన్‌కు సంబంధించిన మిగిలిన రాగుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాగుల సేకరణ గడువును 2026 జూలై 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి సవిత ఓ ప్రకటనలో తెలిపారు. రాగులు సాగు చేసిన రైతులకు తమ ఉత్పత్తిని ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతుల సమస్యను సానుకూలంగా పరిగణించిన మంత్రి నాదెండ్ల మనోహర్ అవసరమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రాగుల రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, ఇతర మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణయించిన గడువులోపు సమీప సేకరణ కేంద్రాలకు తమ రాగులను తీసుకువచ్చి విక్రయించుకోవాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన 5,000 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు అదనంగా, మరో 2,500 మెట్రిక్ టన్నుల (ఎం టి) రాగుల సేకరణకు కూడా అనుమతి ఇచ్చింది. దీంతో మొత్తం 7,500 మెట్రిక్ టన్నుల రాగులను ప్రభుత్వం సేకరించనుంది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వారి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ తప్పక అమలు చేయాలి

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి -కడదరకుంట అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

-పక్షం రోజులుగా కోడిగుడ్లు పంపిణీ చేయకపోవడంతో ఆగ్రహం -అంగన్‌వాడీ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీకు సూచన

కడదరకుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి , ఉరవకొండలోని బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో భోజనాన్ని రుచి చూస్తున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూను తప్పక అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలోని కడదరకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1,2లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో జూలై 3వ తేదీ నుండి చిన్నారులకు కోడిగుడ్లు ఇవ్వడంలేదని తెలుసుకొని అంగన్‌వాడీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు అధిక నిధులు ఖర్చు చేస్తూ చిన్నారుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. కూడేరు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం ఇవ్వకుండా తూతూ మంత్రంగా కేంద్రాలను నిర్వహిస్తున్నారని వాపోయారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కడదరకుంట అంగన్‌వాడీ సిబ్బందికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఐసీడీఎస్ పీడీకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో శోభారాణి, ఐసీడీఎస్ పీడీ సాహిదా బేగం, పౌరసరఫరాల డీఎం రమేష్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజేశ్వరమ్మ, బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూ కొఠారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, డీపీఆర్‌వో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూనతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి

ఉరవకొండ ఎస్సీ బాలికల గురుకులం తనిఖీ:

ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం మధ్యాన్నం రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి తనిఖీ చేశారు. వంట గదిని సందర్శించిన ఆయన విద్యార్థినుల కోసం వండిన ఆహార పదార్థాలను తిని రుచి చూశారు. వంట గది నిర్వహణ, మెనూ అమలు, వంట గది పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. ఆహార పదార్థాల తయారీకు వినియోగించే వేరుశెనగ విత్తనాలు, బెల్లం, కందిపప్పు నాణ్యత సరిగ్గా లేదని వాటిని మార్చాలని ప్రిన్సిపాల్ జ్ఞానప్రసూనకు సూచించారు.

చంద్రబాబు సచ్చీలతకు మరో రుజువు కోర్టు తీర్పు

మరి జగన్ మాటేమిటి? - కాలవ సూటి ప్రశ్న

రాయదుర్గం జూలై 17 ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వం చంద్రబాబునాయుడుపై పెట్టిన రాజకీయ కుట్రపూరిత కేసులు న్యాయ స్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపోతున్నాయని, అయి తే, తనపై ఉన్న సీబీఐ కేసులపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసు లు డిమాండ్ చేశారు. రాయదుర్గంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఆయన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేయకపోతే..? సీబీఐ కోర్టు విచారణలకు ఎందు కు హాజరు కావడంలేదు? పదేపదేఎందుకు వాయి దాలు కోరుతున్నారని కాలవ సూటిగా ప్రశ్నించా రు. కోర్టు వాయిదాలకు ఏళ్ళ తరబడి డుమ్మా కొడుతున్న జగన్ ఎంతకాలం తప్పించుకు తిరుగు తారన్నారు. అధికారదుర్వినియోగం, అవినీతి ఆరోప ణలపై నమోదైన కేసుల్లో విచారణను ఎదుర్కొనే ధైర్యంలేకనే జగన్‌కోర్టులకు మొహం చాటేస్తున్నార ని ధ్వజమెత్తారు. నిష్ట, నిబద్ధత, పారదర్శకతతో ప్రజాసేవ చేస్తున్ననాయకుడు చంద్రబాబు నాయు డుని, ఆయన ప్రతిష్ఠనుదెబ్బతీయాలనే రాజకీయ కక్షతో నాటి వైసీపీ ప్రభుత్వం వరుసగా అక్రమ కేసులు నమోదుచేసిందని ఆరోపించారు. నిష్కళం క రాజకీయ జీవితాన్ని గడిపిన చంద్రబాబు నాయుడుపై నిరాధార ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడుపై మోపిన కుట్రపూ రిత కేసులు న్యాయస్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపో తున్నాయన్నారు. ఇటీవల అసైన్డ్ భూముల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చంద్రబాబు నాయుడు నిజాయితీకి అద్దం పట్టిందని కాలవ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంలో ప్రజాప్రయోజనం ఏమాత్రంలేదని, అది పూర్తిగారాజకీయ దురుద్దేశం తో వేసిన కేసేనని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. రాజకీయ కక్షసాధింపునకు చట్టాలను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమ ని హైకోర్టుచేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వానికి గట్టి హెచ్చరిక అనిఅన్నారు. 20192024 మధ్య చంద్రబాబు నాయుడుపై మొత్తం 22 కేసులు నమోదు చేశారని, అందులో 8 కేసులు సీఐడీ ద్వారా రాజకీయదురుద్దేశంతో పెట్టించారని ఆరో పించారు. ఇన్నర్‌రింగ్‌రోడ్, స్కిల్ డెవలప్‌మెంట్, ఉచితఇసుక విధానం వంటి అనేకఅంశాల్లో నమో దైనకేసులు న్యాయస్థానాల ముందు నిలవలేకపో యాయనిచెప్పారు. లోకేష్, మంత్రి నారాయణపై కూడా ఇదే విధంగా రాజకీయ కక్షతో కేసులు బనాయించారని విమర్శించారు. నాడు అధికారా న్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠ ను దెబ్బతీయాలని వైసీపీ దుర్మార్గులు చేసిన కుట్రలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయ న్నారు. కోర్టుతీర్పులు వైసీపీ నాయకత్వానికి గట్టి చెంపపెట్టని, సత్యంచివరికి గెలుస్తుందనే విషయా న్ని న్యాయస్థానాలు మరోసారి నిరూపించాయ న్నారు. జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ కేసుల్లో అతను ఎప్పుడు విచారణను ఎదుర్కొంటారని నిలదీశారు. ప్రజలకు దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయలసీమ భవిష్యత్తుకు సాగునీరే జీవనాడి..

- ప్రాజెక్టుల సాధనకు వైఎస్సార్సీపీ పోరాటం - హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల పరిశీలనకు ఈ నెల 19న కార్యక్రమం - కళ్యాణదుర్గం నుంచి రైతులు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపు

కళ్యాణదుర్గం, జూలై 17 ప్రభాతవార్త:

వ్యవసాయాధారిత రాయలసీమ ప్రాంత అభివృద్ధికి సాగునీటి వనరులే మూలాధారమని, శాశ్వత నీటి లభ్యతతోనే రైతాంగం ఆర్థికంగా బలోపేతం అవుతుందని రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్‌ఫోర్స్ కమిటీ కన్వీనర్ సాకే శైలజానాథ్, మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సా ర్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నా రు. కళ్యాణదుర్గంలోని వైఎస్సార్సీపీ కార్యాల యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమలో తక్కువ వర్షపాతం, తరచూ కరవు పరిస్థితుల కారణంగా సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధా న్యత ఉందని వారుతెలిపారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలైతే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్య కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరగడం, గ్రామీణ ఉపాధి మెరుగుపడడం, రైతుల ఆదాయం పెరగడం వంటి అనేక ప్రయోజ నాలు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కలుగుతా యని పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్సీపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుం దని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లేందుకు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తా మనిచెప్పారు. ఈ క్రమం లో ఈ నెల 19వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఉరవకొండనియోజకవర్గం కూడేరు మండలం చోళసముద్రం గ్రామసమీపంలోని హంద్రీ-నీవా రెండోదశ కాలువ లైనింగ్ పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాయలసీమకు న్యాయంజరిగేవరకు తమఉద్యమం కొనసాగుతుం దని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్‌ఫోర్స్ కమిటీ కన్వీనర్ సాకే శైలజానాథ్, మాజీ ఎంపీ తలారి రంగయ్య

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత - ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్

ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , కస్తూర్బా జూనియర్ కళాశాల నూతన భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, జూలై 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాధర్బార్ లక్ష్యం అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు అధికారులతో కలిసి శుక్రవారం ప్రజాధర్బా ర్ కార్యక్రమాన్ని నిర్వహించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించటానికి చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అభివృద్ధే మా ప్రధాన ఎజెండా అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిం చాలన్న ఉద్దేశ్యంతోనే 'ప్రజాధర్బార్'ను చేపడుతున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. పార్టీ కోసం పని చేసిన శ్రేణులకు తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేస్తూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు సాగుతూ విజయ సాధకు కృషి చేయాల పిలుపునిచ్చారు.

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దు :

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవ ద్దని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వస్తున్న వినతులకు కచ్చితమైన పరిష్కారం చూపించాలని, ముఖ్యం గా రెవెన్యూవిషయాలపై స్పష్టతఇవ్వాలని నిర్లక్ష్యా న్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాణ్యమైన విద్యాభోదనే నారా లోకేష్ అభిమతం :

విద్యార్థులకు విద్యాభోదన, బోజన వసతి, భవన నిర్మాణాల్లో నాణ్యతగా జరగాలన్నదే మంత్రి నారా లోకేష్ అభిమతం అంటూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో తొలివసతిగృహాన్ని మనమే పూర్తి చేయటం గర్వించదగ్గ విషయమని పరిటాల సునీత తెలియజేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.2.12 కోట్ల పిడబ్ల్యూపీ నిధులతో నూతనంగా నిర్మించి న బాలికల జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించిన పరిటాల సునీత అనంతరం రూ.56 లక్షల ఎన్‌హెచ్‌ఎం నిధులతో నిర్మించబోయే పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణా నికి భూమిపూజ చేశారు. ఆత్మకూరులో ప్రారంభమైన వసతిగృహం కూటమి ప్రభుత్వంలో తొలి భవనంగా నిలిచిందన్నారు. పాఠశాలల్లో రాజకీ యాలకు తావులేదని ఎవ్వరైనా ఇక్కడ రాజకీయ ప్రసంగాలు చేయరాదన్నారు. విద్యార్థుల అన్నివి ధాల సౌకర్యాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభోదన, నాణ్యమైన బోజన వసతి కల్పించటంలో బాగంగా సోలార్ హీటర్స్ ను సమకూర్చారని, దొడ్డు బియ్యం కాకుండా సన్న బియ్యం తీసుకొచ్చారంటూ విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఇదేక్రమం లో విద్యార్థులకు కోసం వండిన బోజనాన్ని పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉంటుందని అందువల్ల అద్యాపక సిబ్బంది తల్లిదండ్రులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గత జగన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసే పుస్తకాలు, బ్యాగులు చివరికి తిండి పదార్థాలపై కూడా పోటోలను ముద్రించుకునేవారని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మంత్రి లోకేష్ వాటికి స్వస్తి పలుకుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇతరత్ర మహనీయుల ఫోటోలతో పంపిణీ చేస్తుండటం శుభపరిణామం అని పాఠశాలలకు సహాయం చేస్తే ఐటీ మినహాయింపు ఉంటుందని, 22వ తేది నుండి డోనర్ యాఫ్ ద్వార పూర్వవిద్యార్థులు రాజకీయ నాయకుల నుండి పాఠశాలల అభివృద్ధికి విరాళాల సేకరణ చేపట్టినట్లు వివరించారు.

పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రెండేళ్లలో మండలంలో రూ.60 కోట్లతో అభివృద్ధి :

మండలంలో రెండేళ్ళ కాలంలో రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే సునీత ప్రకటించారు. రోడ్డు, భవనాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలు ముఖ్యంగా రూ.3.27 కోట్లతో మదిగుబ్బ-పి.కొత్తపల్లి రోడ్డు, రూ.2.19 కోట్ల నిధులతో ఆత్మకూరు-కురాకులపల్లి రోడ్డు, రూ.35 కోట్ల నిధులతో త్రాగునీటి కోసం సీపీడబ్ల్యూ పథకం కింద పనులు, రూ.6.60 కోట్లతో గొరిదిండ్ల, తోపుదుర్తి 33-11 కేవి సబ్-స్టేషన్ల నిర్మాణ పనులు చేయటం జరిగిందన్నారు. అంతకుముందు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన పరిటాల సునీతకు టిడిపి నాయకులు, గ్రామస్థులు పూలవర్షంతో ఘనస్వాగతం పలుకుతూ పెద్దఎత్తున బాణాసంచాను పేల్చి ఆమెపై వారికున్న వీరాభిమానాన్ని చాటుకున్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపండి

- ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

- ఓడి చెరువు ఐటీఐ కళాశాలలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు అనూహ్య స్పందన - గ్రీవెన్స్ కు భారీగా తరలివచ్చిన అర్జీదారులు

ఓబులదేవరచెరువు, జూలై 17, ప్రభాతవార్త

ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీకి వేగవంతంగా పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారుల ను ఆదేశించారు. మండల కేంద్రంలోనీ ఐటీఐ కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. నియోజ క వర్గంలోని అమడగూరు , నల్లమాడ , ఓబులదేవర చెరువు మండలాల నుంచి స్థానిక నాయకులు , కార్యకర్తలు , ఆయా శాఖల అధికారులు, ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. తాగునీరు, రహదారులు , రెవెన్యూ , విద్యుత్, ఉపాధి హామీలో పండ్ల మొక్కల పెంపకం బిల్లులు ,ఇల్లు, పింఛన్లు ,సంక్షేమ పథకాల అమలు, ఆస్తి తగాదాలు, మరియు ఇతర స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలకు ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ ప్రజాగ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని అన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కారమ య్యే వరకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రజలకు అండ గా నిలుస్తుందని తెలిపారు. అనంతరం పంచాయతీ రాజ్ లో పదోన్నతి పొందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని శాలువతో సన్మా నించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు , ఎస్ ఐ మల్లిఖార్జున రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్లు జయచంద్ర , మెలే శంకర్ , గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివారెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచిసురేష్, మస్తానమ్మ ప్రభుత్వ అధికారులు ఏపీడీ రమేష్ బాబు, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,మారుతీ ప్రసాద్ ,మనోజ్ కుమార్,ఎంపీడీవో లు శకుంతల,శివప్రసాద్ రెడ్డి ,అంజనప్ప, ఈఓఆర్డిఓలు, పిఆర్ ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయం, డిఆర్డిఏ వెలుగు, ఐసిడిఎస్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అర్జీని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

అభ్యుదయ సాహితీ సవ్యసాచి ఆచార్య రాచపాళెం

- ఘనంగా అడిగోపుల సాహిత్య ప్రతిభాపురస్కార ప్రధానం

అనంతపురము, జూలై 17 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు సాహిత్యంలో కవిగా, విమర్శకునిగా ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం సాగిస్తున్న అభ్యుదయ సాహితీ సవ్యసాచి ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రసిద్ధ అభ్యుదయకవి అడిగోపుల వెంకటరత్నం పేరు మీద ఆయన కుటుంబ సభ్యులు నెలకొల్పిన "అడిగోపుల సాహిత్య ప్రతిభా పురస్కారం 2026"ను సుప్రసిద్ధ అభ్యుదయ సాహిత్య విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అందుకున్నారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన సభలో ఆస్ట్రేలియా "తెలుగుసందడి" సాహిత్య, సాంస్కృతిక వ్యవహారాల సంచాలకుడు అడిగోపుల శ్రీకాంత్ ఆహ్వానం పలికారు. వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున సభకు అధ్యక్షత వహించారు. ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఈ. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై అవార్డును ప్రదానం చేశారు. వక్తగా ప్రముఖ కవి బీరం సుందరరావు, విశిష్ట అతిథులుగా ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు హాజరై మాట్లాడారు. తొలుత అడిగోపుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ విద్యావేత్తలు, సాహితీవేత్తలు ప్రొ.కిరణ్ క్రాంత్ చౌదరి, ప్రొ.పిసి వెంకటేశ్వర్లు, గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, డా.నెమిలేటి కిట్టన్న, రాచపాలెం లక్ష్మి, డా.ఉషారాణి, డా.పాకనాటి గోపాల్, డా.నటరాజ నాయుడు, అరవ జయపాల్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో అడిగోపుల సాహిత్య ప్రతిభా పురస్కారాన్ని అందుకుంటున్న ప్రముఖ రచయిత రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి

02ATP17.qxd:02ATP17.qxd 18/07/26 10:42 PM Page 1

గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి
: ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు

బ్రహ్మోసముద్రం జులై 17 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజలకు తాగునీరు శానిటేషన్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని వారి శాఖలకు సంబంధించిన పురోగతిని సభకు వినిపించారు సభ మర్యాదలు పాటిస్తూ ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పి మండల అభివృద్ధికి చేయాల్సిన ప్రణాళికను సభా దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రభావతమ్మ వైస్ ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులు మండల వ్యాప్తంగా ఉన్న మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మన డబ్బులు మన లెక్కలపై శిక్షణ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న సిసిదృశ్యం

బ్రహ్మోసముద్రం జులై 17 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం జననీ మండల సమాఖ్య కార్యాలయం నందు మన డబ్బులు మన లెక్కల పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శిక్షణ కార్యక్రమం యందు పొదుపు మహిళా సంఘాలలో ఆర్థిక లావాదేవీలు నిల్వలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా తెలుసుకొనేందుకు మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా ఉపయోగించుకోవాలని టి ఓ టి అయినా హరినాథ్ రెడ్డి ఎల్ సి సి సి, కే తిప్పేస్వామి సిసి తెలియజేసినారు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన డబ్బులు మన లెక్కలు శిక్షణ కార్యక్రమం పై శుక్రవారం బ్రహ్మసముద్రం యందు అవగాహన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి ఎల్ సి సి మరియు కే తిప్పేస్వామి సిసి మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తాను తీసుకున్న రుణము బకాయిలు వివరాలను ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు ప్రభుత్వము పెద్దపీట వేస్తుందన్నారు. హరినాథ్ రెడ్డి ఎల్ సి సి సి కే తిప్పేస్వామి సిసి జి శ్యామన్న సి సి ది పార్వతమ్మ సిసిబి దొన తిమ్మప్ప సీసీ మారెప్ప. మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ వాహనాల వేలం
- స్వాధీనం చేసిన 138.52 లీటర్ల మద్యం ధ్వంసం

వాహనాలకు వేలం నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 17, ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎక్సైజ్ అధికారి రామమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో శుక్రవారం కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న వాహనాలను బహిరంగ వేలం నిర్వహించారు.బహిరంగ వేలంలో మొత్తం మూడు వాహనాలను విక్రయించారు. వాటి అప్‌సెట్ ధర రూ.58 వేలుగా నిర్ణయించగా, వేలం ద్వారా రూ.63 వేల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ వెల్లడించారు. అదనంగా రూ. 11,340 జీఎస్‌టిని ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేశారు. ఇందులో నాలుగు కేసులకు సంబంధించిన 4.32 లీటర్ల డీపీఎల్ మద్యం, 20 కేసుల్లో 53.46 లీటర్ల కర్ణాటక మద్యం, ఏడు కేసుల్లో 80.74 లీటర్ల నాటు సారాయిని పూర్తిగా ధ్వంసం చేసినట్లు కంబదూరు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, కంబదూరు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణతో పాటు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జూలై 17 ప్రభాతవార్త

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలోని బి.ఎన్.హళ్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గంలో గత రెండేళ్లలో 34 గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు రూ.7.61 కోట్లతో సొంత భవనాల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్, నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందన్నారు. ఈ ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రజలకు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు స్థానికంగానే చికిత్స, వైద్య సలహాలు, సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రతి చిన్న సమస్యకూ రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం తగ్గి, ప్రజలకు సమయం, వ్యయం ఆదా అవుతుందన్నారు. పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు గ్రామస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇటువంటి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, కాటా వెంకటేశులు, కేంచానపల్లి ఎర్రిస్వామి, సిద్ధప్ప, బానేపల్లి అశోక్, మద్దానప్ప, మల్లెశప్ప తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ
రూ. 50 లక్షలతో కాంస్య విగ్రహం

పూజల్లో ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర

హిందూపురం టౌన్ జులై 17 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి నూతన విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం తెల్లవారుజామున శంకుస్థాపన నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో టీవీఎస్ షోరూం ఎదురుగా ఏర్పాటు చేయనున్నారు ఈ సందర్భంగా జరిగిన భూమి పూజలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇప్పటికే దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో కాంస్య విగ్రహం, చుట్టూ రాతి మండపం ఏర్పాటు కోసం వాల్మీకి సంఘం సిద్ధం చేసింది. నేలపై నుంచి 28.50 అడుగుల ఎత్తు ఉంటుందని వాల్మీకి సంఘం అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ వెంకట రమణ తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్, ఎర్రగడ్ల పవన్ కుమార్, మంజునాథ్ మొదలగువారు పాల్గొన్నారు.

చంద్రబాబు సచ్ఛీలతకు మరో రుజువు కోర్టు తీర్పు
: మరి జగన్ మాటేమిటి ? : కాలవ సూటి ప్రశ్న

రాయదుర్గం జులై 17 ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై పెట్టిన రాజకీయ కుట్రపూరిత కేసులు న్యాయస్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపోతున్నాయని, అయితే, తనపై ఉన్న సీబీఐ కేసులపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఆయన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేయకపోతే..? సీబీఐ కోర్టు విచారణలకు ఎందుకు హాజరు కావడం లేదు? పదేపదే ఎందుకు వాయిదాలు కోరుతున్నారని కాలవ సూటిగా ప్రశ్నించారు. కోర్టు వాయిదాలకు ఏళ్ళ తరబడి దుమ్మా కొడుతున్న జగన్ ఎంతకాలం తప్పించుకు తిరుగుతారన్నారు. అధికార దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై నమోదైన కేసుల్లో విచారణను ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ కోర్టులకు మొహం చాటేస్తున్నారని ధ్వజమెత్తారు. నిష్ఠ, నిబద్ధత, పారదర్శకతతో ప్రజాసేవ చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడుని, ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయాలనే రాజకీయ కక్షతో నాటి వైసీపీ ప్రభుత్వం వరుసగా అక్రమ కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. నిష్కళంక రాజకీయ జీవితాన్ని గడిపిన చంద్రబాబు నాయుడుపై నిరాధార ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడుపై మోపిన కుట్రపూరిత కేసులు న్యాయస్థానాల్లో ఒక్కొక్కటిగా వీగిపోతున్నాయన్నారు. ఇటీవల అసైన్డ్ భూముల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చంద్రబాబు నాయుడు నిజాయితీకి అద్దం పట్టిందని కాలవ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంలో ప్రజాప్రయోజనం ఏమాత్రం లేదని, అది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో వేసిన కేసేనని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. రాజకీయ కక్షసాధింపునకు చట్టాలను ఆయుధంగా ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హైకోర్టు చేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వానికి గట్టి హెచ్చరిక అని అన్నారు. 2019-2024 మధ్య చంద్రబాబు నాయుడుపై మొత్తం 22 కేసులు నమోదు చేశారని, అందులో 8 కేసులు సీఐడీ ద్వారా రాజకీయ దురుద్దేశంతో పెట్టించారని ఆరోపించారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్‌మెంట్, ఉచిత ఇసుక విధానం వంటి అనేక అంశాల్లో నమోదైన కేసులు న్యాయస్థానాల ముందు నిలవలేకపోయాయని చెప్పారు. లోకేష్, మంత్రి నారాయణపై కూడా ఇదే విధంగా రాజకీయ కక్షతో కేసులు బనాయించారని విమర్శించారు. నాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠను దెబ్బతీయాలని వైసీపీ దుర్మార్గులు చేసిన కుట్రలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. కోర్టుతీర్పులు వైసీపీ నాయకత్వానికి గట్టి చెంపపెట్టని, సత్యం చివరికి గెలుస్తుందనే విషయాన్ని న్యాయస్థానాలు మరోసారి నిరూపించాయన్నారు. జగన్ రెడ్డిపై ఉన్న సీబీఐ కేసుల్లో అతను ఎప్పుడు విచారణను ఎదుర్కొంటారని నిలదీశారు. ప్రజలకు దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్

సహకార సంఘాల ప్రతినిధులకు సర్టిఫికెట్లు పంపిణీ
సమీకృత పోషక యాజమాన్యంపై శిక్షణ పూర్తి చేశారు

సహకార సంఘాల ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జూలై 17 ప్రభాతవార్త

కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), కళ్యాణదుర్గంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులకు శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ చెంద్రాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెంద్రాయుడు మాట్లాడుతూ గత జూన్ నెలలో 15 రోజుల పాటు సమీకృత పోషక యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన శిక్షణలో వివిధ పంటలకు అవసరమైన పోషకాల నిర్వహణ, ఎరువుల సమతుల్య వినియోగం, పంటల దిగుబడి పెంపు వంటి అంశాలపై ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, పంటను బట్టి అవసరమైన పోషకాలను సరైన మోతాదులో వినియోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం వ్యవసాయ సహసంచాలకులు శ్రీ ఎల్లప్ప మాట్లాడుతూ రైతులు పోషక యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా పాటించడం ద్వారా ఉత్పాదకత పెంచుకోవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి ఎరువులు, సూక్ష్మపోషకాలను వినియోగించాలని ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు ఇన్‌చార్జి శ్రీ కె. బాలాజీ నాయక్, విస్తరణ విభాగానికి చెందిన డాక్టర్ ఎం. మల్లికార్జున, సస్యరక్షణ విభాగం డాక్టర్ ఈ. శిరీష, పశు విభాగం డాక్టర్ హరిణి, కృషి విజ్ఞాన కేంద్రం బోధన, బోధనేతర సిబ్బంది, అలాగే మూడు జిల్లాలకు చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వేతనాలు అందక ఇబ్బందులు
పడుతున్నాం సమస్యను పరిష్కరించండి

కళ్యాణదుర్గం రూరల్ జూలై 17 ప్రభాతవార్త

ఏ డి ఏ కు వినతి పత్రం అందిస్తున్న సిబ్బంది

వ్యవసాయ శాఖలో ఎం పి ఈ ఓ లుగా పనిచేస్తున్న తమకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను పరిష్కరించాలంటూ కోరుతూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది ఏ డి ఏ ఎల్లప్పకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి రెన్యువల్ లేక జీతాలు రాకపోవడం వలన కుటుంబ పోషణ కష్టంగా మారిందని ప్రభుత్వానికి మా యొక్క రెన్యువల్ ప్రపోజ్ పంపుతూ సోమవారం నుండి నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగరాజు డివిజన్ పరిధిలోని నాయకులు నరేష్ మోహన్ నరసింహారాజు హిమబిందు అమృత్ కుమానిర్మల కృష్ణవేణి నవనీత రజిత తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో రోడ్డు సర్వే ప్రారంభం

హిందూపురం టౌన్ జులై 17 ప్రభాతవార్త

సర్వే పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

హిందూపురం వట్టణాభివృద్ధిలో భాగంగా ముదిరెడ్డి పల్లి రోడ్డు విస్తరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రోడ్డు విస్తరణకు అవసరమైన సర్వే పనులను శుక్రవారం హిందూ పురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా అత్యంత ఖచ్చితత్వం కోసం డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ రోవర్ సాంకేతికతను ఉపయోగిస్తున్నామని. ఈ ప్రక్రియలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సర్వేయర్లు సంబంధిత సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు సరిహద్దులు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ ఆస్తుల హద్దులు, మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదించిన రోడ్డు వెడల్పు సంబంధిత భూమి వివరాలను కచ్చితత్వంతో గుర్తించడం జరుగుతుందని ఈ సర్వే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చట్టబద్ధంగా నిబంధనలకు అనుగుణంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీనికి ఆ ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు.

పరాక్రమవంతుడు ఛత్రపతి శివాజీ మహారాజ్
ఘనంగా విగ్రహావిష్కరణ వేడుకలు

హిందూపురం జూలై 17 ప్రభాతవార్త

విగ్రహావిష్కరణ దృశ్యం

వానర సేన, చత్రపతి శివాజీ మహారాజ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మేళాపురం సర్కిల్ సమీపంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హిందూపురం అనంతపురం ప్రధాన రహదారిలో నేల నుంచి దాదాపు 30 అడుగుల ఎత్తు అయిన శివాజీ విగ్రహం అత్యంత ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిక్బల్లాపురానికి చెందిన శివ సాయి బాబా, కమలానంద స్వామి, అశ్వత్థ నారాయణ స్వామి మాట్లాడుతూ శత్రువుల గుండెలను చీల్చి చెండాడిన పరాక్రమవంతుడు శివాజీ అని కొనియాడారు. నాలుగేళ్ల వయసులోనే తల్లి జిజియాబాయి స్ఫూర్తితో భారతదేశంలో హిందూ సామ్రాజ్య రక్షణకు ఎనలేని కృషి

ప్రసంగిస్తున్న శివ సాయి బాబా హెచ్డీపీ

చేశారని, అలాంటి మహానుభావుని విగ్రహం హిందూపురం నందు నెలకొల్పడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రతిరోజు ఈ మార్గం లో వెళ్లేవారు శివాజీ విగ్రహాన్ని చూస్తే ఆయన తేజస్సు, యశస్సును చూసి స్ఫూర్తిని పొందుతారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు, బాలాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్, సూగూరు దేవాలయం కమిటీ చైర్మన్ వైసీ చంద్రశేఖర్, జనసేన కన్వీనర్ ఆకుల ఉమేష్, బిజెపి కన్వీనర్ నల్లపేట ఆదర్శ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, నిర్వాహకులు చలపతి, ప్రానేష్, శంకరప్ప, నవీన్ మొదలగు వారు పాల్గొన్నారు.

వేతన సవరణలు చేయకపోవడంతో శ్రమజీవుల పరిస్థితి దారుణం..!
- ధరలు పెరిగి చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న శ్రామికులు
- వేతనాలు సవరించాలని ఈనెల 30 వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు
- ఈనెల 30, 31 తేదీల్లో కలెక్టరేట్లవద్ద ధర్నాలు, నిరసన కార్యక్రమాలు
- పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం
- విలేఖరుల సమావేశంలో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

చట్ట ప్రకారం ప్రతి 4,5 సంవత్సరాలకు ఒకసారి జరుగాల్సిన వేతన సవరణ రాష్ట్రంలో గత 15 సంవత్సరాలుగా జరుగకపోవడం ధరలు విపరీతంగా పెరిగిపోయిన కారణంగా 72 క్యాటగిరీల కింది వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, కంటెన్జెన్సీ, హానరోరియమం కింద పనిచేస్తున్న 50 లక్షల మంది ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జి.ఓబులు మాట్లాడుతూ ప్రభుత్వాలు కనీస వేతన సలహా కమిటీను ఏర్పాటుచేసి వేతన సవరణలు చేపట్టాల్సిన ఉండగాపట్టించుకోడంలేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా తగ్గిపోతోందన్నారు. కర్నాటక రాష్ట్రంలో 5 సంవత్సరాలకు ఒకసారి జీతం పెంచారన్నారు. కరువు భత్యం ఏడాదిలో రెండు సార్లు ధరల సూచిక ప్రకారం పెంచాల్సి ఉన్నా రాష్ట్రంలో అలా జరుగడంలేదన్నారు. దీంతో ఒక్కొక్క కార్మికునికి 5 సంవత్సరాలకు ఒకటి నుంచి 1.5 లక్షల రూపాయల చొప్పున 15 సంవత్సరాల్లో ఒక్కొ కార్మికుడు నాలుగైదు లక్షలు నష్టపోయారన్నారు. ఢిల్లీ నోయిడాలో కార్మికులు యూనియన్లతో ప్రమేయం లేకుండా తిరిగిబడి ఇతర కార్మికులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రభుత్వాలకు కార్మికులు, ఉద్యోగులంటే చిన్నచూపని వారిలో తిరుగుబాటు రాకముందే వేతన సవరణలకు చొరవ చూపాలన్నారు. కార్మికులకు ఏదైనా చేయాలంటే మనసొప్పని రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థకు ఎకరం 150 కోట్ల పైచీలకు ధర పలికే 650 ఎకరాల భూమిని ఎకరం కేవలం 99 పైసలకు దారాదత్తం చేయడం దారుణమన్నారు. బ్రిటీష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కొడ్లను తీసుకురావడానికి కేంద్రం ఈనెల 12న నోటిఫై చేయడం జరిగిందని నాలుగు లేబర్ కోడ్లు అమలులోకి వస్తే శ్రమజీవులు బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సీఐటీయు ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు వేతన జీవుల కష్టాలపై వేతన సవరణ చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 30, 31వ తేదీన కలెక్టరేట్లవద్ద ధర్నాలు, నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. 30న పంచాయతీ, మున్సిపల్ కార్మికులతో, 31న అంగన్‌వాడీ, ఆశ, మధ్యాన్న భోజనం లాంటి స్కీమ్ కార్మికులతో ఆందోళనలు నిర్వహించనున్నామని జి.ఓబులు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ పాల్గొన్నారు.

19న జరిగే హంద్రీనీవా 2వ దశ కాలువ యాత్రను జయప్రదం చేయండి
- విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుల పిలుపు
- మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో యాత్ర కొనసాగుతుందని వెల్లడి

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద నుండి జరిగే హంద్రీనీవా 2వ దశ కాలువ యాత్రలో ప్రజలు, రైతులు, మేధావులు అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మోపిడి సిద్దప్ప, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు తదితరులు మాట్లాడారు. రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో హంద్రీనీవా మొదటి దశ వెడల్పు పనులు, రెండవ దశ లైనింగ్ పనులను దాదాపు 3,850 కోట్ల రూపాయల వ్యయం చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయన్నారు. ఈ పనులవల్ల ఇటు ప్రజలకు, అటు రైతులకు ఏ మేరకు ప్రయోజనం జరిగింది?, పనులలో నాణ్యతా లోపాలు ఏవైనా ఉన్నాయా? తదితర విషయాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకొని ఏవైనా లోపాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోవాలనే సద్దుద్దేశంతో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ యా త్రలో రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ రాష్ట్ర నాయకులు, సాంకేతిక నిపుణులు, అన్ని నియోజకవర్గాల ఇంచార్జులు, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. హంద్రీనీవా లక్ష్యం, 40 సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం ఏ మేరకు చేసింది ఆ మేరకు ప్రయోజనం జరిగిందా లేదా అనే సత్యాలను ప్రజల నుండి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ లక్ష్యం నెరవేరకపోయి ఉంటే ఈ పనులన్నీ ఎవరి కోసం చేస్తున్నారు..వీటివల్ల ఎ

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.వెంకటనారాయణ

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.వెంకటనారాయణ

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి .వెంకటనారాయణ (బి.వెంకట్) తెలిపారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలో నిగ్రంథాలయ సంస్థ చైర్మన్ ఛాంబర్‌లో ఉమ్మడిజిల్లా గ్రంథాలసంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2026 27 వార్షిక బడ్జెట్ మంజూరైన నేపథ్యంలో పరిపాలన అనుమతితో సంస్థ నిధులను ఖర్చు చేయుటకు సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాల సంస్థచైర్మన్ వెంకట్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఉన్న గ్రంథాలయా ల్లో పుస్తకాల విభాగాలు, పాఠకులకు అందుతున్న సేవలను మరింతగావిస్తృతంగా చేసి తగినంతగా వసతులు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకొని వాటి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం గ్రంథాలయాలను విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతేగాక విద్యార్థుల కోసం పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలుకు గ్రంథాలయాల మౌలిక వసతులు కల్పనకు గ్రంథాలయాలను దశలవారీగా డిజిటలైజేషన్ చేసే విధంగా ప్రణాళికకు ప్రాధాన్యం కల్పించడం జరిగిందన్నారు. ఈరోజు రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ సారధ్యంలో గ్రంథాలయాల అభివృద్ధి, డిజిటలైజేషన్, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పుస్తకాల కొనుగోలు, మౌలికవసతుల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి పలుకీలకనిర్ణయాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలోఉద్యోగుల జీతభత్యాలు, పెన్షనర్ల పెన్షన్ల చెల్లింపుల కోసం రూ.18.21కోట్లను ఆమోదించారు. గ్రంథాలయాల మరమ్మతులకు రూ.2.28 కోట్లు మహిళా విభాగం,పిల్లల విభాగం ఉన్న ఆడిటోరియంను ఎన్.టి. ఆర్ స్టడీ సెంటర్ మరమత్తుల కొరకు రూ60,60,000/. ఈ స్టడీ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతి యువకుల కొరకు పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాల కొనుగోలు, అధునాతన ఫర్నీచర్, కంప్యూటర్స్, ఎ/సి సౌకర్యాలు మొదలగునవి కల్పించి నిరుద్యోగ యువతి యువకులుకు ఉపయోగర్థం ప్రణాళికలు వీలైనంత త్వరగా ఈ ఏడాది డిసెంబర్ 2026లోపుఅంధుబాటులోతీసు కొని వస్తామన్నారు. ఇందుకు దాతలు దాతలు సహకరించాలన్నారు. పదవి చేపట్టినప్పుడు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రంథాలయ సెస్ రూపంలో రూ.4 కోట్లు అందాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన సెస్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశంలో గ్రంథాలయ సెస్‌ను చట్టం ప్రకారం నెలవారీగా గ్రంథాలయ ఖాతాలకు జమ చేస్తామని ప్రకటించడాన్ని సమావేశం స్వాగతిస్తూ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగాగ్రంథాలయాల డిజిటలైజేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేసే ప్రణాళికను వివరించారు. అలాగే సిఎస్ఆర్ నిధులతో గ్రంథాలయాలను ఆధునికీకరించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో గ్రంథాలయాల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సెస్ వసూళ్ల పెంపు, డిజిటలైజేషన్, విద్యార్థులకు నాణ్యమైన సేవలను కల్పించే విధంగా ముందస్తు ప్రణాళిక చర్యలను సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రంథాలయాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు సమాచార శాఖ ఎపిఆర్ఓఆర్ ఫక్రుద్దీన్ గ్రంథాలయ కార్యదర్శి శివ ప్రసాద్ కార్యాలయసిబ్బంది ఆర్.యస్.రాజు, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

24వ తేదీన మెగా పీటీఎం

- జిల్లాలో 1,724 పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహణ - హాజరుకానున్న 10,499 మంది ఉపాధ్యాయులు

- హాజరు కానున్న 1,28,644 తల్లిదండ్రులు, 1,67,434 మంది విద్యార్థులు - విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా మెగా పీటీఎంలో పాల్గొనాలి - విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ (మెగా పీటీఎం) కార్యక్రమం జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించబడుతుంది అని, సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మెగా పేరెంట్ టీచర్ మీట్ (మెగా పీటీఎం)పై ఇంచార్జి డిఈఓ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాబోయే 24వ తేదీ శుక్రవారం రోజు మెగా పేరెంట్ టీచర్ మీట్ (మెగా పీటీఎం) నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 1,724 పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 10,499 మంది ఉపాధ్యాయులు, 1,28,644 తల్లిదండ్రులు, 1,67,434 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. ప్రభుత్వం తరపునుంచి గతేడాది నిర్వహించడం జరిగిందని, ఈవిద్యా సంవత్సరంలో మొదటిసారి మెగా పీటీఎం జరుపుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను రాబోయే రెండు మూడు రోజుల్లో ఉపాధ్యాయులు ఆహ్వానిస్తారని తెలిపారు. మినిట్ టు మినిట్ కార్యక్రమంను ప్రభుత్వం తరపునుంచి ఇవ్వడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి సంబంధించి అంటే రాబోయే సంవత్సరంలో, ఇంతకు ముందు సంవత్సరంలో ఏ విధంగా చదివి ఉన్నారు, అదే కాకుండా రాబోయే సంవత్సరంలో ఏం చేయబోతున్నాము అన్నది అక్కడ తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా మాట్లాడడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్యారంటీడ్ ఫంక్షనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (జిఎఫ్ఎల్ఎన్) గతేడాది 75 రోజుల పాటు ఒక కార్యక్రమం చేయడం జరిగిందని, విద్యార్థులు మొదటిస్థాయిలో ఏవిధంగా ఉన్నారు, వాళ్ళకి మాథ్స్ కానీ, బేసిక్ లాంగ్వేజ్‌కానీ, తెలిసిన విషయాలు ఎంతవరకు తెలిసి ఉన్నాయి, ఎంతవరకు ఇంప్రూవ్ చేయగలిగాము అనే దానిపై వివరించడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఎక్కువ మంది తల్లులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని, ఈ ఏడాది విద్యార్థుల తల్లులతోపాటు తండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఎక్కడికక్కడ పాల్గొనాలన్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులకు ఎంపిడిఓ, ఎంఇఓ లు తెలిపి పాల్గొనేలా చూడాలని తెలిపారు. అదేకాకుండా ఈ సంవత్సరం మనకు రెండు యాక్టివిటీస్ కూడా అదనంగా చేస్తున్నామన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ద్వారా రెండు మూడు నెలల్లో ప్రతి ఒక్కస్కూల్‌కి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సదుపాయాలకు అదనంగా ఏదైనా అవసరం ఉన్నచో వాటి వివరాలను తీసుకుని ప్రతిపాదనలు చేసుకుని ఒక డోనర్ ప్లాట్ఫామ్ కూడా ఆన్లైన్లో ఉంచడం జరిగిందని, ఆ డోనర్ ప్లాట్ఫామ్ ద్వారా ఎవరైనా చిన్నచిన్న వస్తువులు, పరికరాలు పాఠశాలలకు అందించవచ్చని తెలిపారు. దాతలు నేరుగా డోనర్ ప్లాట్ఫామ్ ద్వారా వివరాలు చూసుకుని డొనేట్ చేయడానికి అవకాశం ఉందని, డోనర్ ప్లాట్ఫామ్ గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం తరపు నుంచి లీప్ యాప్ అమలు చేయడం జరిగిందని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకు సంబంధించిన ఎడ్యుకేషన్ సంబంధించిన విషయాలు, అటెండెన్స్, మార్కులు కావచ్చు, లేదంటే తల్లిదండ్రులు పిల్లలతో ఏ విధంగా మాట్లాడాలి, ఏ విధంగా విద్యార్థుల అకడమిక్ ఎక్సలెన్స్ ఇంప్రూవ్ చేయాలంటే ఏం సపోర్ట్ చేయాలి, లాంటివి కూడా ఈ లీప్ యాప్ ద్వారా వ్యక్తిగతంగా తల్లిదండ్రులకి తెలియజేయడానికి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. లీప్ యాప్ ప్రతి ఒక్క తల్లిదండ్రులు డౌన్లోడ్ చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్

డోనర్ ప్లాట్ఫామ్, లీప్ యాప్ గురించి మెగా పీటీఎంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మెగా పీటీఎం నిర్వహణ గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మినిట్ టు మినిట్ కార్యక్రమం వివరాలు :

మెగా పీటీఎం నిర్వహణకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమం వివరాలను జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉదయం 9:00 గంటల నుంచి 09:30 గంటల వరకు మెగా పీటీఎం ప్రారంభోత్సవం, తల్లిదం డ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరు లు సీట్లలో కూర్చోవడం ఉంటుంది. ఉదయం 09:30 గంటల నుంచి 10:50 గంటల వరకు వన్ అండ్ వన్ ఇంటరాక్షన్, లీప్ యాప్ గురించి తెలపడం, కెరీర్ గైడెన్స్, స్కిల్ ఎడ్యుకేషన్, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, వాటి గురించి వీడియోలు ద్వారా తెలియజేయడం, జిఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురించి వివరించడం, ఎస్ఎస్సి రిజల్ట్స్, ప్రభుత్వ పథకాలు, ముఖ్యమైన కార్యక్రమాల గురించితెలపడం, తదితర అంశాలు, కార్యక్రమాల గురించి తెలియజేయడం జరుగుతుంది. 10:50 నుంచి 11 గంటల వరకు టిఎఆర్ఎల్ కిట్, ఎస్ఆర్కెవిఎం కిట్, స్పోర్ట్స్ మెటీరియల్, చిల్డ్రన్ మెటీరియల్ అండ్ మదర్ యాక్టివిటీలు, ఫోటో గ్యాలరీ ఉంటుంది. 11 గంటల నుంచి 11:20 గంటల వరకు తల్లులకు రంగోలి/ లెమన్ స్పూన్ / మ్యూజికల్ చైర్స్, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 11:25 గంటల నుంచి 12:45 గంటల వరకు ఇన్విటేషన్, మా తెలుగు తల్లికి ప్రేయర్, పాఠశాల హెచ్ఎం స్కూల్ అకాడమిక్ ప్రోగ్రెస్ తెలపడం, తల్లికి వందనం గ్రూప్ డాన్స్, స్కూల్ టాపర్ స్పీచ్, లీప్ యాప్ టెస్టిమోనియల్ యాప్ ఉపయోగం గురించి తెలపడం, డ్రగ్స్ వద్దు బ్రో స్పీచ్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్పర్సన్ స్పీచ్, డోనార్ యాప్ రిజిస్ట్రేషన్ ఆఫ్ వన్ డోనర్ లాంచ్, చీఫ్ గెస్ట్ మెసేజ్, విద్యార్థులకు క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ సెషన్, వందన సమర్పణం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటల నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంలో అందరూ పాల్గొననున్నారు.

మార్కెట్ ధరలకు అనుగుణంగా హాస్టల్స్ మెనూను సవరించాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డికి వినతి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డిని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురాంజినేయులు మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ప్రస్తుతం అమలులో ఉన్న 2023లో మెనూ నిర్ణయించారన్నారు. అయితే అప్పటి నుండి నిత్యావసర సరుకులు, కూరగాయలు, పప్పులు, నూనె, పాలు, గుడ్లు, అరటిపళ్ళు మరియు ఇతర ఆహార పదార్థాల ధరలు, గ్యాస్ ధరలు గణనీయంగా పెరిగాయన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు, అమలులో ఉన్న మెనూకు మధ్య ఉన్న వ్యత్యాసం కారణంగా వసతి గృహాలలో మెనూను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో వసతి గృహ సంక్షేమ అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించుటకు తగిన ఆర్థిక వెసులుబాటు లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కాబట్టి ఈ విషయాన్ని తమరు పరిశీలించి ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా వసతి గృహాల మెనూను తక్షణమే సవరించుటకు సంబంధిత ప్రభుత్వ సంక్షేమ శాఖలకు సిఫారసు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు కమీషన్ సభ్యులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు రాము నాయక్, గౌరవ సలహాదారులు బాబు, నాయకులు లక్ష్మీనారాయణ, నందకుమార్ రెడ్డి, నాగార్జున రెడ్డి, అనిత, వసంత, శారద తదితరులు పాల్గొన్నారు.

పద్ధతి మార్చుకొని ఉద్యోగం బాగా చేసుకోండి

ఉద్యోగులపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, జూలై 17 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి ఎనిమిది గంటల వరకు పదిమంది గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. మీరు మీ ఉద్యోగాలను సక్రమంగా చేసుకోకుండా, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ, అక్కడివి ఇక్కడికి, ఇక్కడిది అక్కడికి చేరు వేస్తూ వివాదాలు సృష్టిస్తున్నారని చైర్మన్ మండిపడ్డారు. ఎవరెవరు ప్రతిరోజు ఉద్యోగానికి వెళ్తున్నారో , ఎవరెవరు ఉద్యోగానికి వెళ్లరో నాకు బాగా తెలుసు. ఈరోజు కాకుంటే రేపైనా తెలుసుకొని బాగా పని చేస్తారని అనుకుంటే మీరు మారడం లేదు. నేను చైర్మన్ గా ఫిబ్రవరిలో చార్జి తీసుకున్నాను. అప్పటినుంచి ఎవరెవరు ఉద్యోగాలకు వెళ్లడం లేదో నాకు ఆధారంతో సహా ఫిర్యాదులు వస్తున్నాయి. మీరందరూ ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని బాగా పని చేసుకోండి. లేదంటే నేను తనిఖీలుకు వచ్చినప్పుడు డ్యూటీలో ఎవరైనా లేకపోతే క్షణం కూడా ఆలస్యం లేకుండా సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. రాప్తాడు గ్రంథాలయంలో డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న బుల్లె శంకర్ నెలలో నాలుగు రోజులు కూడా డ్యూటీకి వెళ్లడం లేదని నాకు ఆధారాలతో సహా ఫిర్యాదులు వస్తున్నాయని , విలేకరులతో కూడా ఎలా మాట్లాడాలో నీకు తెలియదా? అని తీవ్ర స్థాయిలో మందలించారు. అలా అందరూ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చివర్లో సికేపల్లి లైబ్రేరియన్ కటిక జయరాం, జిల్లా కేంద్రంలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ డిప్యూటేషన్ మీద రాప్తాడుకు బదిలీ అయిన బుల్లెట్ శంకర్ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. చైర్మన్ కలుగుజేసుకొని ఇద్దరినీ మందలించి పంపించారు. ప్రతి ఒక్కరు మీ ఉద్యోగాలను మీరు బాధ్యతగా నిర్వర్తించాలని సెక్రటరీ శివ ప్రసాద్ ఉద్యోగులకు సూచించారు.

ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్

ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్

పామిడి, జూలై 17 ప్రభాతవార్త

పామిడి, ఎంపీడీఓగా ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా విదులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ తేజోష్ణకు డిఎల్‌డిఓగా పదోన్నతి కల్పించి పెనుగొండ డివిజన్‌కు బదిలీ చేసిన ఉన్నతాధికారులు ఆమె స్థానంలో గుత్తి ఎంపీడీఓ ప్రభాకర్‌ను నియమించారు. ఇదివరకు ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ప్రభాకర్ తనదైన శైలిలో వ్యవహరించి మండల అభివృద్ధి ప్రత్యేకించి పామిడి పట్టణాభివృద్ధికి ఎనలేని కృషి పలువురి మన్ననలను పొందారు. ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌కు డిప్యూటీ ఎంపీడీఓలు అశ్వర్థమనాయుడు, రంగనాయకులు, కార్యాలయ ఏఓ హరినాథ్ తదితరులు అభినందనలు తెలియజేవారు. అధికారుల సమస్వయంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎంపీడీఓ డి.ప్రభాకర్ వెల్లడించారు.

కేంద్ర మంత్రి రాజీ నామా చేయాలి

- ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.జాఫర్

ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.జాఫర్

అనంతపురం, జూలై 17 ప్రభాతవార్త బ్యూరో

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రముఖ విద్యా సంస్కర్త, పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో లద్దాఖ్‌కు ప్రత్యేక హోదా, ఆరవ షెడ్యూల్ గుర్తింపు కోసం పోరాడిన ఆయన ఈసారి దేశంలోని లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. విద్యార్థుల నేతృత్వంలోని కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి మద్దతుగా ప్రాణాలకు తెగించి దీక్షకు పూనుకున్నారు. కేంద్ర విద్యా శాఖ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ, ఇతర జాతీయస్థాయి పోటీ పరీక్షలలో జరిగిన అవక తవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షల విధానములో పారదర్శకత, జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహించే సంస్థల జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీలు జరగకుండా పరీక్షల విధానములో సమూలమైన, పటిష్టమైన సంస్కరణ తీసుకురావాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న ఈ విద్యా వ్యవస్థ లోపాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆందోళనకారులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. జూన్ 28 నుండి నిరాహార దీక్షలో ఉన్న సోనం వాంగ్చుక్ ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. ఆయన ఇప్పటికే 9 కిలోల బరువు తగ్గారు. ఆయన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందనే ఆందోళన నేపథ్యంలో, ఆయనను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా తంజీం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.జాఫర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని

- విధురాశ్వత్థ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

అనంతపురం కల్చరల్, జూలై 17 ప్రభాతవార్త

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని, ఆయనకు జరిగిన శస్త్రచికిత్స విజయవంతమై పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలోకి రావాలని కాంక్షిస్తూ విధురాశ్వత్థ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ వరుణ్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 5 వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన అత్యంత ప్రసిద్ధి పొందిన గౌరీబిదనూరు తాలూకాలోని విధురాశ్వత్థ క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మి సమేత అశ్వత్థ నారాయణస్వామి ఆలయంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు, స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పేరిట అర్చనలు జరిపించి, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, పేదలకు భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంట్ అబ్జర్వర్ కమిటీ సభ్యులు, నగర కార్యదర్శి విశ్వనాథ్ (3వ రోడ్డు), జనసేన పార్టీ సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రాయల్, షణ్ముఖ రాయల్, టీడీపీ యువ నాయకులు మోటుపల్లి రామ్మోహన్ నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోస్టాఫీసులో ఆధార్ సేవలు

పామిడి, జూలై 17 ప్రభాతవార్త

పట్టణంలోని సబ్-పోస్టాఫీస్ నందు ఆధార్ సంబందిత సేవలను తిరిగి ప్రారంభించటం జరిగిందని అందువల్ల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఎస్‌జీ సబ్-పోస్టు మాస్టర్ రామ్మోహన్ శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. నూతన ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, బయోమెట్రిక్ అప్డేట్, మొబైల్ నెంబర్ లింక్ అప్డేట్, చిరునామా మార్పు, డెమోగ్రాఫిక్ అప్డేట్లు ఇతరత్ర సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి చిన్న జలాలపురం సమస్యలు

శింగనమల, జూలై 17 ప్రభాతవార్త

అర్జీలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు, గ్రామానికి చెందిన పలు సమస్యలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ నాయకుడు చిన్న జలాలపురం సుధాకర్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి అడ్డుపడుతున్న ఎద్దులపల్లి ఏపీజీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్

- చెప్పులు అరిగేలా తిరుగుతున్న సహకరించని అధికారి

- మహిళా సంఘాల గోడు కలెక్టర్ కార్యాలయంలో విన్నవించినప్పటికీ స్పందించని అధికారి

అనంతపురం, జూలై 17 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు

గుంతకల్‌నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన రాజేశ్వరి మహిళా సంఘం గత 15 సంవత్సరాల నుంచి ఎద్దులపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రాజేశ్వరి సంఘం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం కంటిన్యూగా తీసుకున్న లోను కడుతూ ఉన్నప్పటికీ గత కొద్ది రోజులుగా ఎద్దులపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారి మాటల తీరు నచ్చక పామిడి వేరే బ్యాంకుకి లో బదిలీ అయిన సంఘం వారు ఎద్దులపల్లి బ్యాంకులో ఉన్న రాజేశ్వరి సంఘం పొదుపు అకౌంట్లో ఉన్న అమౌంటు పామిడి బ్యాంకు వారికి ట్రాన్స్ఫర్ చేయాలని సంఘం తీర్మానం, సీసీ సంతకంతో సంఘం వారు వెళ్లినప్పటికీ అది ఇది అని ఏదో ఒక సాకుతో మహిళా సంఘం వారిని ప్రతిరోజు తిప్పుకుంటుంటే బ్యాంకు చుట్టూ, విసుకు ఎత్తిన మహిళా సంఘం వాళ్లు కలెక్టర్ ఆఫీసులో వారి గోడు విన్నవించి అర్జీ ఇచ్చినప్పటికీ కలెక్టర్ ఆఫీసులో అర్జీ ఇస్తారా అంటూ నేను చెప్పినదే వేదం అంటూ ఏపీజీపి బ్యాంకు ఎద్దులపల్లి ఫీల్డ్ ఆఫీసర్ ఎవరికి చెప్పినా ఏమి చేయలేరని నేను చెప్పిందే వేదం అంటూ 19-05-2026 నుండి 16-07-2026 గురువారం వరకు రెండు నెలలు చెప్పులు అరిగేలా తిరిగినప్పటికీ అడిగితే మా బ్యాంకులో నెఫ్టీ లేదు ఇతర బ్య

04ATP13.qxd:04ATP13.qxd 18/07/26 11:23 PM Page 1

వీలైనంత త్వరగా ప్రజా సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 17 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు ప్రజలు, పలు సమస్యలపై అర్జీలు ఇవ్వగా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రా ష్ట్ర పంచాయితీ రాజ్ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, శింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, చెన్నయ్య, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

- ఉదిరిపికొండలో జరిగిన 'ఒకనెల ఒక గ్రామం-నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్ - ప్రజల నుండి 187 అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఉదిరిపికొండ గ్రామంలో ఒక నెల, ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ , ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం 'ఒక నెల, ఒక గ్రామం-నాలుగు సందర్శనలు' కార్యక్రమం జరుగగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధగ్రామాలనుంచి వచ్చిన ప్రజలసమస్యలు తెలుసుకున్న కలెక్టర్ వారినుండి 187వినతిపత్రాలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఒకనెల, ఒకగ్రామం-నాలుగు సందర్శనలు కార్య క్రమంలో భాగంగా వరుసగా నాలుగు వారాలు ఇక్కడికి రావడం జరుగుతుందన్నారు. ఇక్కడప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలలో పరిష్కరించదగిన సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పింఛన్, ఉపాధి, హౌసింగ్, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేనివి ఎందరు పరిష్కరించలేమో అనేది తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గురువారం తహశీల్దార్ మండలంలో ఒక గ్రామాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెలకు నాలుగు వారాలపాటు ప్రతివారం ఒకే గ్రామానికి వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఇంచార్జ్ ఆర్డీవో రామ్మోహన్, తహశీల్దార్ మోహన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీర్ణాశయ శస్త్రచికిత్సలో ఆధునిక సాంకేతికతలు

- ఖచ్చితమైన చికిత్స, వేగవంతంగా కొలుకునే నూతన మార్గాలు - డా. ప్రసాద్ బాబు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్లు

అనంతపురం, జులై 17 ప్రభాతవార్త బ్యూరో

జీర్ణాశయ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) వ్యాధుల చికిత్సలో చోటుచేసుకుంటున్న ఆధునిక పురోగతులపై వైద్యులు, ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో, యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపిక్, రోబోటిక్ జీర్ణాశయ శస్త్రచికిత్స నిపుణులు డా.ప్రసాద్ బాబు టి.ఎల్.వి.డి టీమ్ నుండి అనంతపురం వాస్తవ్యులు డా.పి.బి పవన్ కుమార్ సందర్శించారు. ఆధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాదు. రోగికి అత్యుత్తమ ఫలితాలు, అధిక భద్రత, త్వరితగతిన కోలుకునే అవకాశం, మెరుగైన జీవన నాణ్యతను అందించడం మా ప్రధాన ఉద్దేశ్యం" అని డా.పి.బి పవన్ కుమార్ తెలిపారు. అన్నవాహిక, కడుపు, కాలేయం, క్లోమగ్రంధి (ప్యాంక్రియాస్), పిత్తాశయం, పెద్దపేగు, పురీషనాళ క్యాన్సర్లు, సంక్లిష్ట హెర్నియాలు, స్థూలకాయం (ఒబెసిటీ), రిఫ్లక్స్ వ్యాధులు, ఇతర జీర్ణాశయ సంబంధిత సమస్యల చికిత్సలో మినిమల్లి ఇన్వేసివ్ సర్జరీ విశేష ఫలితాలను ఇస్తోందని ఆయన వివరించారు. అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపిక్, రోబోటిక్ శస్త్రచికిత్సల వల్ల రోగులకు చిన్న కోతలు, మెరుగైన శరీర సౌందర్య ఫలితాలు, శస్త్రచికిత్స అనంతరం తక్కువ నొప్పి, రక్తస్రావం తగ్గడం, రక్త మార్పిడి అవసరం తగ్గడం, త్వరితగతిన కోలుకోవడం, తక్కువ కాలం ఆసుపత్రిలో ఉండడం, సాధారణ పనులకు త్వరగా తిరిగి చేరుకోవడం, సంక్లిష్ట శస్త్రచికిత్సల్లో అధిక ఖచ్చితత్వం, ఈ కార్యక్రమంలో జీర్ణాశయ వ్యాధులపై ముందస్తు నిర్ధారణ, సమయానికి నిపుణుల వద్దకు రిఫర్ చేయడం ఎంత ముఖ్యమో కూడా వివరించారు. ముఖ్యంగా జీర్ణాశయ క్యాన్సర్లు, హెర్నియాలు, గాల్‌స్టోన్స్, క్లోమగ్రంధి వ్యాధులు, పెద్దపేగు వ్యాధులు, స్థూలకాయం వంటి సమస్యల విషయంలో ముందస్తు గుర్తింపు ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ఆధునిక సాంకేతికత, మల్టీడిసిప్లినరీ వైద్య సేవలు, సమయానుకూల చికిత్సల సమన్వయంతో రోగుల ఆరోగ్య ఫలితాలు, దీర్ఘకాలిక జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని డా.పి.బి పవన్ కుమార్ పేర్కొన్నారు. డా.పి.బి పవన్ కుమార్, జీర్ణాశయ క్యాన్సర్లు, హెర్నియాలు, గాల్‌స్టోన్స్, క్లోమగ్రంధి వ్యాధులు, పెద్దపేగు వ్యాధులు, స్థూలకాయం వంటి సమస్యలకు అనుభవం ఉన్నా సర్జికల్ జీర్ణాశయ వైద్యుడు. ప్రతి నెల 1వ, 3వ శుక్రవారం అనంతపురంలో సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఓపిడి సేవలు అందుబాటులో ఉంటాయి. ఓపిడి సేవలు కోసం సంప్రదింపు నంబర్ 9247577001, జిల్లా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ప్రపంచ స్థాయి జీర్ణాశయ శస్త్రచికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో యశోద హాస్పిటల్స్ కట్టుబడి ఉన్నాయని ఆయన తెలిపారు. శస్త్రచికిత్సల భవిష్యత్తు ఖచ్చితత్వం, వ్యక్తిగతీకరించిన చికిత్స, మినిమల్లి ఇన్వేసివ్ విధానాల్లోనే ఉంది. ప్రతి ప్రాంతంలోని రోగులకు అత్యాధునిక, సురక్షితమైన చికిత్స అందుబాటులో ఉండేలా చేయడం మా లక్ష్యం" అని డా.పి.బి పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ మార్కెటింగ్ ఏజీఎం రామ్ ప్రసాద్, మేనేజర్లు సుదర్శన్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

నీట్ -2026లో ఆల్ ఇండియా స్థాయిలో 7,152వ ర్యాంకు సాధించిన తాడిపత్రి విద్యార్థి

- లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా ఒకేసారి అత్యుత్తమ ర్యాంకు - తాడిపత్రి చరిత్రలో రికార్డు

నీట్‌లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన గొడుగు అంజద్ మారూఫ్ ,అంజద్ మారూఫ్‌కు మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు నాగపీరయ్య, అలీమా

తాడిపత్రిఅర్బన్, జూలై 17 ప్రభాతవార్త

గురువారం రాత్రి విడుదలైన నీట్-2026 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తాడిపత్రికి చెందిన విద్యార్థి గొడుగు అంజద్ మారూఫ్ ఆల్ ఇండియా స్థాయిలో 7,152వ అత్యుత్తమ ర్యాంకు సాధించి తాడిపత్రి చరిత్రలో రికార్డు సృష్టించారు. లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి అయిన వెంటనే కళాశాలలోనే ఉండి కోచింగ్ తీసుకుని బైపిసి విభాగంలో ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం విద్యార్థియొక్క ప్రతిభకు అద్దంపడుతోంది. పట్టణంలోని విజయనగర్‌కాలనీకి చెందిన పద్మవాణి హై స్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య కుమారుడు గొడుగు అంజద్ మారూఫ్ 10వతరగతి వరకు పద్మవాణి స్కూల్లోనే విద్యను అభ్యసించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విజయవాడలోని భవిష్య కళాశాలలో ఇంటర్మీడియట్‌లో బైపిసి గ్రూపులో విద్యను అభ్యసిస్తున్నారు. నీట్-2026 ప్రవేశ పరీక్షకు కళాశాలలో కోచింగ్ తీసుకుంటున్నారు. మొదటి దఫా నీట్ ప్రవేశ పరీక్షకు హాజరై మంచి ర్యాంకు సాధిస్తానని ధీమాతో ఉన్న గొడుగు అంజద్ మరూఫ్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో ప్రభుత్వం రద్దు చేసింది. రద్దయిన నీట్ ప్రవేశ పరీక్షకు మరొకసారి విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. ఇండియా స్థాయిలో నీట్ ప్రవేశ పరీక్షల అత్యుత్తమ ర్యాంకు సాధించేందుకు విద్యార్థి మెరుగైన శిక్షణ తీసుకొని పరీక్షకు హాజరయ్యారు. గురువారం రాత్రి విడుదలైన నీట్-2026 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు నాగపీరయ్య, అలీమాలు తమ కుమారునికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

యోగి వేమన విజ్ఞాన యాత్ర AI బస్సు

ప్రారంభించిన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్

గాండ్లపెంట, జూలై 17 ప్రభాతవార్త

కటారుపల్లి గ్రామంలోని ప్రజాకవి ..యోగి వేమన జీవసమాధి పుణ్యక్షేత్రం వద్ద కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "యోగి వేమన విజ్ఞాన యాత్ర - ఏ 1విజ్ఞాన్ బస్" ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, యోగి వేమన జీవితం, తత్వం, నీతి బోధనలు నేటి యువతకు, ముఖ్యంగా విద్యార్థులకు చేరువ చేయాలనే సంకల్పంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు (Artificial Intelligence - AI) సాంకేతికతను వినియోగిస్తూ యోగి వేమన జీవిత చరిత్ర, ఆయన రచించిన పద్యాల సందేశం, కదిరి ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలు, సంస్కృతి, చారిత్రక విశిష్టతలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు పరిచయం చేయడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు."యోగి వేమన విజ్ఞాన యాత్ర - AIవిజ్ఞాన్ బస్" జ్ఞానం, సంస్కృతి, సాంకేతికత కలయికకు ప్రతీకగా నిలుస్తుందని, ఇది కదిరి ప్రాంత పర్యాటక రంగానికి కొత్త గుర్తింపును తీసుకువస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ బస్సు ద్వారా పాఠశాల విద్యార్థులు యోగి వేమన జీవిత విశేషాలు, తాత్విక భావజాలం, నీతి సందేశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. నేటి సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విజ్ఞాన వ్యాప్తికి, సంస్కృతి పరిరక్షణకు, మహనీయుల ఆలోచనలను ప్రపంచానికి చేరవేయడానికి వినియోగించాలని విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యోగి వేమన పద్యాలు విశ్వమానవ విలువలకు ప్రతీకలని, వాటి సందేశం ప్రతి తరానికి చేరేలా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ఎత్తున పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకు నాయకత్వానికి జగన్ 2.0యాప్ అనుసంధానిక వేదిక

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జులై 17 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు జగన్ 2.0 సూపర్ యాప్ అనుసంధానం వేదికగా నిలుస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జగన్ 2.0 సూపర్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో వైసిపి శ్రేణులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు జగన్ 2.0 యాప్ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ప్రతి వైసిపి నాయకుడు, కార్యకర్త యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలతోపాటు నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేదింపులకు గురి చేస్తోందన్నారు. ఎన్ని కుట్రలు, అక్రమ కేసులు బనాయించినా వైసిపి వారు బెదరరని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీర రామకృష్ణరెడ్డి, సంయుక్త కార్యదర్శి శివారెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఓబిరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, శ్రీదేవి, మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మాజీ కార్పోరేటర్లు సంపంగి రాము, శేఖర్‌బాబు, కమల్‌భూషణ్, పార్టీ నేతలు పెన్నోబిళేసు, కొర్రపాడు హుస్సేన్ పీరా, రమేష్‌బాబు, విహార్‌రెడ్డి, మహిళా నేతలు దేవి, నాగార్జున రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహణ

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

టీచర్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

అనంతపురం,కలెక్టరేట్ జులై 17 ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమం జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించబడుతుంది అని, సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ పై ఇంచార్జి డిఈఓ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాబోయే 24వ తేదీ శుక్రవారం రోజు మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 1,724 పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 10,499 మంది ఉపాధ్యాయులు, 1,28,644 తల్లిదండ్రులు, 1,67,434 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. ప్రభుత్వం తరపునుంచి గతేడాది ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో మొదటిసారి మెగా పీటీఎం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను రాబోయే రెండు మూడు రోజుల్లో ఉపాధ్యాయులు ఆహ్వానిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పోలీసులకు రూ.10 లక్షల ల్యాప్‌టాప్‌లు

ఫోర్టినెట్ ఎం.డి కిశోర్‌ను సన్మానించిన జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీకి లాప్ ట్యాబ్ అందిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ 17 ప్రభాతవార్త

ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా అనంతపురం జిల్లా పోలీసులకు రూ.10 లక్షల విలువైన 20 అత్యాధునిక ల్యాప్‌టాప్‌లను విరాళంగా అందించింది. పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ ఏజీఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ కుమార్ తో కలిసి ఈ ల్యాప్‌టాప్‌లను జిల్లా ఎస్పీ జగదీష్ కు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఫోర్టినెట్ సంస్థ అందించిన ఉదార సహకారం పోలీసు శాఖకు ఎంతో ఉపయోగపడుతుందన్నారురక్షక్ స్కూల్‌తోపాటు సైబర్‌క్రైమ్ విభాగం సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఈ పరికరాలు కీలకంగా ఉపయోగపడతాయన్నారు. ఈల్యాప్‌టాప్‌లు రక్షక్‌స్కూల్లో డిజిటల్‌విద్యాసదుపాయాలను మెరుగుపరచ డంతోపాటు, జిల్లాపోలీసులసైబర్ క్రైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ మౌలికవసతులను మరింతబలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి సైబర్‌నేరాల నియంత్రణలో అనంతపురం పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ సహకారం ఉపయోగపడుతుందన్నారు ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థను డిజిటల్‌గా మరింత బలోపేతంచేయడానికి తమసంస్థ కట్టుబడి ఉందన్నారు. అనంతపురం జిల్లా పోలీసులకు మరో రూ.40 లక్షల విలువైన హైఎండ్ ల్యాప్‌టాప్‌లను పదిరోజుల్లో అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతంకావడానికి సహకరించిన ఫోర్టినెట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌కు, ఈసీఎస్ఆర్ కార్యక్రమాన్ని అనంతపురం పోలీసులకు అందేలా సమన్వయం చేసిన ఏజీఎస్ ఫౌండేషన్ అనిల్ కుమార్‌కు ఎస్పీకృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు - ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

- దొడగట్ట పాఠశాలకు రూ.50 వేలు, తాడిపత్రి మదర్సాకు రూ.1 లక్ష విరాళం

ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు.దొడగట్ట ప్రభుత్వ పాఠశాలకు రూ.50 వేల విరాళాన్ని గ్రామ నాయకులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 17 ప్రభాతవార్త

ప్రజలసమస్యల పరిష్కారమే కూటమిప్రభుత్వ ప్రధానలక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్ర బాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ సమస్యల పరిష్కారంకోసం ప్రజలురెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రస్తుతం అదేసమస్యల పరిష్కారంకోసం ప్రజలుకూటమి ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో నిర్వహించిన ప్రజాదర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. భూసమస్యలతో పాటు విద్యుత్, రహదారులు, తాగునీటి వంటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కారచర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇప్పటికే తవ్వించిన బోర్లకు మోటార్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచనలు చేశారు. అనంతరం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట ప్రభుత్వ పాఠశాల భవనాలకు రంగులు వేయించేందుకు గ్రామస్తులు చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, తన స్వంత నిధుల నుంచి రూ.50 వేల విరాళాన్ని గ్రామ నాయకులకు అందజేశారు. అలాగే తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు తమ మదర్సా అభివృద్ధికి సహాయం కోరగా, అది తన నియోజకవర్గం కాకపోయినా మత పెద్దలకు రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాంతం, మతం అనే భేదాలు ఉండవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు నిరూపించుకుంటు న్నారని పలువురు ప్రజలు వ్యాఖ్యా నించారు.

బృగ తీర్థం సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జులై 17 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కోనేరు (బృగతీర్థం) అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, హెచ్ఎన్ఎస్ఎస్ చీఫ్ ఇంజినీర్ నాగరాజుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోణేరు పునరుద్ధరణ, సుందరీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలుచేశారు. నరసింహస్వామి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, వచ్చే భక్తులకు పవిత్ర క్షేత్రానికి మరింత అధ్యాత్మిక శోభను తీసుకురావడంతోపాటు కోనేరు పనులను పరిశుభ్రంగా, ఆకర్షనీయంగా తీర్చి దిద్దేందుకు అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూరి తచేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అధికారులు, పాలకుల సమన్వయంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బృగ తీర్థం పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ప్రారంభం కాని పనులను రద్దు చేయండి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆదేశం

అధికారులతో సమీక్షిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జులై 17 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరై ప్రారంభం కాని పనులను రద్దు చేయాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని తనఛాంబర్‌లోఇంజినీరింగ్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశాన్ని సిఈఓ విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ మల్లికార్జునలతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లాపరిషత్ ద్వారా 2024-25,25-26 బడ్జెట్‌కు సంబంధించి 15 ఫైనాన్స్ జనరల్ ఫండ్స్ ద్వారా కేటాయించిన పనులను సకాలంలో చేపట్టని వాటిని రద్దు చేయాలని ఆదేశించారు. 2024-25 ఏడాదిలో 15 ఫైనాన్స్ ద్వారా 293 పనులు మంజూరు చేయగా 81 పనులు ప్రారంభించలేదని, అదే విధంగా 2025-26కి 307 పనులు మంజూరు కాగా 89 పనులు ప్రారంభం కాలేదని అధికారులు వివరించారు. అదే విధంగా జిల్లా పరిషత్ జనరల్ ఫండ్స్ నుంచి 2024-25 ఏడాదిలో 245 పనులు మంజూరు చేయగా 34 పనులు ప్రారంభం కాలేదని, 2025-26 ఏడాదిలో 69 పనులు మంజూరు చేయగా 12 పనులు మంజూరు కాలేదని అధికారులు వివరించగా, పనులు చేయని వాటిని తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు. అదే విధంగా తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని, జిల్లాలో ఎక్కడెక్కడ తాగునీటి సమస్య ఉందో గుర్తించి ప్రత్యామ్నాయంతోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఏఓ లెక్కల శ్రీనివాసులుతో పాటు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉరవకొండలో అఫ్రిన్ ప్రథమ చికిత్స కేంద్రం సీజ్..!

- స్వయంగా రంగంలో దిగిన అసిస్టెంట్ కలెక్టర్, డీఎంహెచ్‌వో

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదుపై తక్షణ స్పందన

అఫ్రిన్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సుయిష్‌కుమార్, సీజ్ చేసిన ప్రథమ చికిత్స కేంద్రానికి సంబంధించి రికార్డులు పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్, డీఎంహెచ్‌వో

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

పట్టణంలోని పాత బళ్లారి రోడ్డులో మూగబసవన్నకట్ట ప్రాంతంలోగల అఫ్రిన్ ప్రథమ చికిత్స కేంద్రాన్ని శుక